



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


సంచిక : 279 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 27-1-2026 పేజీలు-8 | వెల: రూ. 5.00






# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



- ఆకట్టుకున్న సైనిక శకట ప్రదర్శన
- ప్రత్యేక ఆకర్షణగా ఆపరేషన్ సిందూర్ ఆయుధ వ్యవస్థలు
- ప్రత్యేక ఆకర్షణగా మోడీ తలపాగా
- ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులాతో మోడీ
- పరేడ్ వివరాలను ఎప్పటికప్పుడు వివరిస్తూ కనిపించిన ప్రధాని
- ముఖ్య అతిథులుగా ఆంటోనియో కోస్టా, ఉర్సులా వాన్‌డెర్ లేయెన్



**న్యూఢిల్లీ, – జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దేశ రాజధాని ఢిల్లీలో గణతంత్ర వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం 10.30 గంటలకు కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనిక దళాల కవాతు ప్రారంభమైంది. అపాచీతో పాటు ప్రచండ్ తేలికపాటి హెలికాప్టర్ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే దుస్తులతో అశ్వికదళం తొలిసారి ఈ పరేడ్‌లో పాల్గొంది. ఐరోపా సమాఖ్యకు చెందిన సైనిక విభాగం కూడా ప్రదర్శనలిచ్చింది. దేశ అభివృద్ధి ప్రస్థానం, సాంస్కృతిక వైవిధ్యం, సైనిక బలం, ఆపరేషన్ సిందూర్‌లో వాడిన ప్రధాన ఆయుధ వ్యవస్థలు వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకలకు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలను వీక్షించేందుకు వేలాది మంది విచ్చేశారు.

-మిగతా 2 లో







# రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

- అదేబాటలో కాంగ్రెస్ పాలకులు
- బీజేపీ కార్యాలయంలో జెండా ఎగరేసిన రామ్

**హైదరాబాద్,– జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాజ్యాంగంలో కల్పించిన మౌలిక హక్కులను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కాలరాశారని.. ఇందిరా, రాజీవ్ గాంధీల బాటలోనే రాహుల్ గాంధీ నడుస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు విమర్శించారు. భారతీయులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని... ఇతర దేశాలకు చెందిన వారికి ఓటు హక్కు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు

-మిగతా 2 లో

## తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో

# పెరిగిన ఇమేజ్

## గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన
- సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరు



**హైదరాబాద్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని గవర్నర్ ఎగరవేశారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని..

-మిగతా 2 లో



## భారత్ నూలుపై సుంకాలు

# విధించాల్సిందే

- బంగ్లా వస్త్రవ్యాపారుల డిమాండ్
- లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరిక

**ఢాకా,-** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది. జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్ యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని

-మిగతా2 లో

# అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో పరేడ్
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు



**అమరావతి,-** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఎగరవేశారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మైదానంలో ఈ వేడుకలు నిర్వహించారు. రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ

-మిగతా 2 లో

## స్వాతంత్ర ఉద్యమ

# చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత బీజేపీది
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పీసీసీ చీఫ్



2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# మరో కీలక పరిణామం

- బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు
- 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని నోటీసులు



2 లో


# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి



- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురు చేవెళ్ల నేతలు
- పేద ప్రజలకు న్యాయం జరగాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలి
- కార్యకర్తలకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, – జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ధృతరాష్ట్రపాత్ర పోషిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

-మిగతా 2 లో



# భారత్ ఎఫెక్ట్

- పాకిస్తాన్‌కు షాకిచ్చిన యూఏఈ..
- కీలక ఒప్పందం రద్దు

**న్యూఢిల్లీ– జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంతర్జాతీయంగా ఇండియా ఎంత పవర్‌ఫుల్లో చెప్పడానికి ఈ ఘటన ఒక నిదర్శనం. యూఏఈ ప్రెసిడెంట్ ఇండియా టూర్ ముగించుకుని వెళ్లిన వారం రోజుల్లోనే పాకిస్తాన్‌కు షాకిచ్చారు. పాకిస్తాన్‌తో చేసుకున్న ఎయిర్‌పోర్ట్ ఒప్పందాన్ని యూఏఈ రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ డీల్ రద్దుకు భారత్‌తో యూఏఈ కుదుర్చుకున్న ఒప్పందమే కారణం అనే ప్రచారం జరుగుతోంది. గత వారం యూఏఈ ప్రెసిడెంట్ షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ ఇండియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇండియాలో ఆయన మూడు గంటలు మాత్రమే ఉన్నారు. ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. కానీ, ఈ మూడు గంటల్లోనే

-మిగతా 2 లో

## రాజ్యాంగాన్ని కాలరాసిన ఇందిర

మొదటి తరువాయి

రామచందర్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాలా మంది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేశారని... నెహ్రూ రాజ్యాంగాన్ని పక్కకు పెట్టారని విమర్శించారు. మొదటిసారి రాజ్యాంగాన్ని అవమానించింది నెహ్రూ అని... అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు.సీఐఆర్ పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. గ్రామీణ ఉపాధి పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పేదలకు మేలు చేయాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్లపాటు దేశాన్ని దోచుకుందని.. పేదలకు మేలు చేసే పథకాలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాష్ట్ర బీజేపీ చీఫ్ విమర్శించారు. రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ఇవ్వలేదని గుర్తుచేశారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని గౌరవించింది మోదీ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రైతులకు ఏమీ చేయలేదని, ప్రధాని కిసాన్ యోజన ద్వారా రైతులకు మోదీ మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. మజ్లిస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలంటూ వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీలను తరిమికొట్టి బీజేపీని ఆదరించాలని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఎంపీ లక్ష్మణ్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## భారత్ నూలుపై సుంకాలు విధించాల్సిందే

మొదటి తరువాయి

దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు. మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ-ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్‌లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

## అమరావతిలో తొలిసారిగా జెండా వందనం

మొదటి తరువాయి

అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్వీకరించారు. ఏడాది వేడుకల్లో 22 అలంకృత శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వందేమాతరం, పది సూత్రాల మిషన్, అటవీ శాఖ, ఇరిగేషన్ శాఖ, పాఠశాల విద్య, వ్యవసాయ శాఖ, సీఆర్‌డీఏ తదితర విభాగాల శకటాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో రూపొందించిన శకటాలను ప్రదర్శించారు. ఈ వేడుకలకు అమరావతి రైతులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

మొదటి తరువాయి

సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో చేవెళ్లలో దళితులకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాలా హామీలు ఇచ్చారని చెప్పారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ప్రతీ దళిత కుటుంబానికి రూ.12 లక్షలు కాదు కదా.. కనీసం 12 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందరినీ కడుపులో పెట్టుకుని చూసేవారని వివరించారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్‌మంటూ రైతుల అకౌంట్‌లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## భారత్ ఎఫెక్ట్

మొదటి తరువాయి

ఇండియా-యూఏఈ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయని రెండు దేశాలు ప్రకటించాయి. ఇదే సమయంలో గతంలో పాకిస్తాన్‌తో యూఏఈ కుదుర్చుకున్న ఎయిర్‌పోర్ట్ డీల్‌ను రద్దు చేసుకుంది. ఇస్లామాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను నిర్వహిస్తామని పాకిస్తాన్‌తో యూఏఈ గత ఏడాది ఆగష్టులో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. కానీ, తాజాగా ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. పాకిస్తాన్.. సరైన నిర్వహణ భాగస్వామిని చూపించకపోవడం వల్లనే ఈ డీల్ రద్దైనట్లు అధికారికంగా వెల్లడించింది. కానీ, దీని వెనుక అంతర్జాతీయ రాజకీయ కారణాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. సౌదీ అరేబియా, యూఏఈ మధ్య ఉన్న వివాదం కూడా మరో కారణంగా చెప్పుకోవచ్చు. పాకిస్తాన్.. సౌదీతోపాటు మరికొన్ని దేశాలను కలుపుకొని ఇస్లామిక్ నాటోను ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది. సౌదీ అరేబియా ఉంది కాబట్టి.. ఇందులో ఆ దేశ ప్రత్యర్థి అయిన యూఏఈ ఉండబోదు. అందుకే దీనికి పోటీగా యూఏఈ.. ఇండియా, ఇజ్రాయెల్‌తో కలిసి కూటమి ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. తాజాగా ఈ అంశంపై చర్చ జరిగినందునే పాకిస్తాన్‌కు యూఏఈ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇండియాకు మరింత దగ్గరయ్యేందుకు యూఏఈ.. పాక్‌తో డీల్ క్యాన్సిల్ చేసుకుంది. మరోవైపు యూఏఈ జైళ్లలో మగ్గుతున్న 900 మంది భారత ఖైదీలను విడుదల చేసేందుకు కూడా యూఏఈ అంగీకారం తెలిపింది.

# అంబరాన్నంటిన గణతంత్ర వేడుకులు

మొదటి తరువాయి

దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించిన పరేడ్ భారత సైనిక శక్తి పాటవాన్ని సగర్వంగా చాటిచెప్పింది. ఆపరేషన్ సిందూర్‌లో వాడిన పలు ఆయుధ వ్యవస్థలను సైనిక దళాలు కర్తవ్యపథ్ వేదికగా అచ్చెరువొందేలా ప్రదర్శించాయి. ఈ కవాతులో తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో నిర్వహించిన కవాతు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. యుద్ధ క్షేత్రంలో సైన్యాల మోహరింపును పోలినట్టు పరేడ్ నిర్వహించడం అతిథులు ఆశ్చర్యపోయేలా చేసింది. ఈ పరేడ్‌లో త్రివిధ దళాలకు చెందిన 6,050 సైనికులు పాల్గొన్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో సాగిన ఆయుధ ప్రదర్శన భారత సైనిక పాటవాన్ని జగద్విదితం చేసింది. ఈ వేడుకల సందర్భంగా నాలుగు ఎమ్ఐ-17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతీకగా నిలిచిన ఆకాశ్ ఆయుధ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణి ప్రదర్శన, 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగలిగే సూర్యాస్త్ర రాకెట్ లాంఛర్ అతిథులను ఆకట్టుకున్నాయి. అర్జున్ యుద్ధ ట్యాంకు ప్రదర్శన కూడా ప్రత్యేక అట్రాక్షన్‌గా నిలిచింది. భారత్‌కు అత్యంత కీలకంగా మారిన ఎస్-400 క్షిపణి నిరోధక వ్యవస్థను కూడా ప్రదర్శించారు. అపాచీ, ప్రచండ్ హెలికాప్టర్లు, వివిధ యుద్ధ విమానాల గగనతల విన్యాసాలు మెప్పించాయి. డ్రోన్ ప్రదర్శన కూడా పరేడ్‌లో జనాలను అమితంగా ఆకట్టుకుంది. ఈ కవాతులో కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో



బెటాలియన్ కూడా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సైనిక కవాతుతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శకటాలు, కళా ప్రదర్శనలు దేశ సాంస్కృతిక వైవిధ్యతను చాటాయి. కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 30 శకటాలు దేశ ఖ్యాతిని ఇనుడింపచేశాయి. ఈ వేడుకల్లో దేశం నలుమూలల నుంచి సుమారు 10 వేల మంది అతిథులు పరేడ్‌ను ప్రత్యక్షంగా వీక్షించారు.

### ప్రత్యేక ఆకర్శణగా మోడీ తలపాగా

దేశంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. అయితే మరో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. ఉర్సులాకు ప్రధాని మోడీ పరేడు వివరాలను ఎప్పటికప్పుడు వివరించారు. మోడీ వివరాలను ఆమె ఆసక్తిగా విన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా, ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్‌లతో అది ఆకర్షణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్రదాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. అందులోని ఎరుపు.. అభిరుచి, ఉత్సుకత, ధైర్యసాహసాలకు నిదర్శనంగా చెప్తారు. అలాగే ముదురునీలం, తెలుపు రంగుల్లో ఉన్న కుర్తా పైజామా ధరించారు. పైన లేత నీలంలో ఉన్న జాకెట్ వేసుకున్నారు. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్‌సూట్స్‌కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు. 2019లో తొలిసారి బాధ్యతలు చేపట్టిన ఆమె.. 2024లో రెండోసారి ఎన్నికయ్యారు. 2029 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగుతారు. అంతకుముందు ఆమె 2005 నుంచి 2019 వరకు జర్మనీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. మరోవైపు, భారత్-ఐరోపా యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ పర్యటనలో ఆ ఒప్పందం జరిగే అవకాశం ఉంది.

# తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్

మొదటి తరువాయి

ఈ డాక్యుమెంట్ హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని మూడు ఎకనమిక్ జోన్లుగా విభజించి, కీలక రంగాలకు ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయించినట్లు గవర్నర్ వెల్లడించారు. రైతులకు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, గతేడాది బతుకమ్మ వేడుకలు గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాయని ఆయన పేర్కొన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు, ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందజేశామని గవర్నర్ తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని గర్వంగా చెప్పారు. భూ వివాదాలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం తీసుకొచ్చామని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. గ్రూప్-1, 2, 3 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని, ఇప్పటివరకు 62 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఐటిఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి, తెలంగాణను గ్లోబల్ స్కిల్ హబ్‌గా



తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని గవర్నర్ తెలిపారు. బ్యాంకుల ద్వారా మహిళలకు రూ.40 వేల కోట్లు సమకూర్చామని, మహిళలను పెట్రోల్ బంక్‌లు, ఆర్టీసీ అ÷-దదె బస్సులకు ఓనర్లుగా చేశామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం.. 27 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం చేపట్టిందని గవర్నర్ తెలిపారు. తెలంగాణలో 1.30 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో 3.35 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు. ప్రతి నియోజకవర్గానికి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, హిల్ట్ పాలసీతో కాలుష్య పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తామని గవర్నర్ వెల్లడించారు. రిపబ్లిక్ డే వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. అమెరికా పర్యటనలో ఉండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే పరేడ్‌కు హాజరుకాలేదు. సీఎం రేవంత్ రెడ్డి రిపబ్లిక్ డే సందర్భంగా తెలంగాణ ప్రజలకు సోషల్ మీడియా ద్వారా సందేశమిచ్చారు. రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం ఆమోదించబడిన ఈ రోజును భారతదేశ చరిత్రలో ముఖ్యమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

**బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్‌కు సిట్ నోటీసులు**

**27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని నోటీసులు**



హైదరాబాద్,

సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావుకు నోటీసులు జారీ చేశారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా, ఈ వ్యవహారానికి సంబంధించిన కొన్ని కీలక వాస్తవాలు సంతోష్ రావుకు తెలిసి ఉండవచ్చని భావిస్తున్నట్లు పోలీసులు నోటీసులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, విచారణ నిమిత్తం జనవరి 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జుబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో స్వయంగా హాజరు కావాలని జుబ్లీహిల్స్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. వెంకటగిరి ఆదేశించారు. ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు మాజీ మంత్రులు కేటీఆర్,

హరీష్ రావులను విచారించిన సంగతి తెలిసిందే. ఐటీ చట్టం, ప్రభుత్వ ఆస్తుల నష్టం నిరోధక చట్టం వంటి కఠిన సెక్షన్ల కింద కొనసాగుతున్న ఈ విచారణలో సంతోష్ రావుకు నోటీసులు అందడం రాజకీయ వర్గాల్లో పెను కలకలం రేపుతోంది. రేపు మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణలో సిట్ అధికారులు సంతోష్ రావు నుండి ఎటువంటి సమాచారాన్ని రాబడతారనే అంశంపై ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## స్వాతంత్ర ఉద్యమ చరిత్ర లేని బిజెపి

- ఉపాధిలో గాంధీ పేరును తొలగించారు
- ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన ఘనత బీజేపీది
- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో పీసీసీ చీఫ్

హైదరాబాద్,



స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు






**అచ్చంపేట, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ టౌన్ అధ్యక్షుడు శ్రీశైలం జెండా ఆవిష్కరించగా, ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని ప్రజలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు, బాధ్యతలు నేర్పుతుందని, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట సమగ్ర అభివృద్ధి తన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి కొనసాగుతుందని అన్నారు.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, మున్సిపాలిటీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, ఆర్డీవో, కార్మిక సంఘం, వస్త్ర వ్యాపారుల సంఘం కార్యాలయాల్లో కూడా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్ రాఘవులు, ఎంపీపీ రామనాథం, రాజగోపాల్, పాతుకుల శ్రీశైలం, విజయ్, పర్వతాలు, రామకృష్ణ, ప్రభాకర్, పరమేష్, వెంకటేష్,



పెంటయ్యతో పాటు పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.అచ్చంపేట పట్టణంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా గాలిగూటి జగతయ్య, ప్రధాన కార్యదర్శిగా సూర్యం మేస్త్రి బాధ్యతలు స్వీకరించారు. అంబేద్కర్ జన సంఘం డివిజన్ తరపున వీరికి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతుకుల శ్రీశైలం, మీసాల ప్రభాకర్, కొంకి విజయ్, బిసమల ఆనంద్, మోతె పెంటయ్య, పరమేశ్వర్, రామకృష్ణ, శ్యాంసుందర్, సూరయ్య, సట్టి పర్వతాలు, తాటికొండ రామచంద్ర, ఎద్దుల బాబు, ప్రభాకర్, పంబ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అచ్చంపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట యువ నాయకుడు కొర్ర వంశీ నాయక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అచ్చంపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చంపేట యువ నాయకుడు కొర్ర వంశీ నాయక్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గువ్వల బాలరాజ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్న కాంగ్రెస్ నేతలు



**అమ్రాబాద్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు హరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ, బాలరాజ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యంగా మారిందని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు.వంశీకృష్ణపై విమర్శలు చేయడం విడ్డూరమని, ఆయన అభివృద్ధి ప్రదాతగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారని పేర్కొన్నారు. గతంలో గుప్తనిధుల కేసుల్లో బాలరాజ అనుచరులు పట్టుబడిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆయనపై చట్టరీత్యా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అమ్రాబాద్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ చారి, మాజీ ఎంపిటిసి తిరుమలయ్య, డైరెక్టర్ కృష్ణయ్య, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రేనయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, ఖేరత్ ఎలిజల్ కృష్ణయ్య, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్, వల్లభాపూర్ గ్రామాలకు నూతన 11 కెవి విద్యుత్ లైన్ ప్రారంభం



**లింగాల ,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

లింగాల మండలం గోలగుండం నుంచి రాంపూర్, వల్లభాపూర్ గ్రామాలకు కొత్త 11 కెవి విద్యుత్ లైన్‌ను అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొత్త లైన్ ప్రారంభంతో గ్రామాల్లో ఉన్న లో-వోల్టేజ్ సమస్యలు తొలగిపోతాయని, రైతులకు సాగునీటి పంపుల వద్ద నాణ్యమైన కరెంట్ అందుతుందని తెలిపారు. విద్యార్థుల చదువులకు, ఇళ్లలో నిత్యవసర పనులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందని అన్నారు.విద్యుత్ అనేది కేవలం వెలుగు మాత్రమే కాకుండా ఆర్థిక పురోగతికి ఆధారం అని, ఈ లైన్ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనకే ప్రాధాన్యం ఇస్తున్నానని, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకారంతో ఈ పనిని వేగంగా పూర్తి చేశామని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, సర్పంచ్ సుమతి మైపాల్ రెడ్డి, విష్ణు, జ్ఞానేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లయ్య, రాజల్ యాదవ్, సుధీర్ గౌడ్, లోసారి రవి, నల్గొండ శీను, అబ్దుల్ బారి, ఎంపీటీసీ మల్లేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల చైర్మన్ రాజకుమారి సతీష్‌కు ఘన సన్మానం



**పెద్దపల్లి, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కొత్తపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల చైర్మన్ రాజకుమారి సతీష్ గత రెండు సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామ యువకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు క్రాంతి తన మిత్రబృందంతో కలిసి పాఠశాలకు అంబేద్కర్ ప్రతిమ అందజేశారు. ఆయన మాట్లాడుతూ చైర్మన్ సతీష్ మరుగుదొడ్ల నిర్మాణం, క్లాస్‌రూమ్‌లలో ఫర్నిచర్ ఏర్పాటు వంటి పనులు చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులను కోరారు.కీర్తిశేషులు కలవేని కనకయ్య స్మారకార్థం ఆయన కుమారుడు కలవేని అశోక్ పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చాట్ల శ్రీజ, సబ్బు రామ్ చరణ్‌లకు నగదు బహుమతులు క్రాంతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన వాక్యలను తీవ్రంగా ఖండించిన బీజేపీ నాయకులు



**అచ్చంపేట, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది.నాయకులు మాట్లాడుతూ బాలరాజు చేసిన అభివృద్ధి పనులకు సమాధానం చెప్పలేని కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలకు దిగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇది కాంగ్రెస్ పార్టీ దిగజారిన రాజకీయానికి నిదర్శనమని అన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు, సిసి రోడ్లు, ఆసుపత్రి అభివృద్ధి, రైతులకు సంక్షేమ కార్యక్రమాలు బాలరాజు చేసిన ముఖ్యమైన పనులని గుర్తు చేశారు. ఇలాంటి అభివృద్ధి చేయలేని వారు చేసిన వారిపై బురద జల్లడం సరికాదని, బీజేపీపై అక్రమ కేసులు పెట్టడం, ఫ్లెక్సీలు తొలగించడం ద్వారా ప్రజలను దూరం చేయలేరని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బాలాజీ, శ్రీనివాస్ గౌడ్, రవీందర్, శంకర్ మాదిగ, శ్రీను నాయక్, రామోజీ, శివ, రాకేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**వంగూరు, జనవరి 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

వంగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండల తహసీల్దార్ మురళిమోహన్ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించారు.

## ఎమ్మెల్యే చింతకుంట సమక్షంలో డబుల్ బెడ్‌రూం అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**పెద్దపల్లి, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా కూనరం రోడ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద 1.3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరామణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందపల్లి డబుల్ బెడ్‌రూం ఇళ్లకు వెళ్లే దారి మరియు ఇతర అభివృద్ధి పనులకు దాదాపు 2 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాంపల్లి డబుల్ బెడ్‌రూం వద్ద ఇంటర్నల్ రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి, లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్ల ఇరువైపుల చెట్లు నాటించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు.తరువాత ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో పట్టణంలోని 3, 21, 36వ వార్డులకు చెందిన 29 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## కుబ్య తండా గ్రామపంచాయతీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మాడుగుల, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మాడుగుల మండలంలోని కుబ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. సర్పంచ్ దేవి దవరాజ్ నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ శివకుమార్, సీనియర్ నాయకులు అనీల్ నాయక్, మాజీ సర్పంచ్ నేనావత్ వెంకట్రం, బాషా నాయక్, గ్రామ పెద్దలు, బడి పిల్లలు పాల్గొన్నారు.



# అమ్రాబాద్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**అమ్రాబాద్ ,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బీవీ శైలేంద్ర కుమార్ జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని విద్యార్థులకు స్వీట్లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ నేనావత్ రాములు, ఆఫీస్ సిబ్బంది, పోలీసులు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బాల్ లింగం గౌడ్, అమరేశ్వర దేవస్థాన కమిటీ అధ్యక్షుడు తిప్పర్తి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి పోలా సత్యనారాయణ, అహ్మద్ గౌస్, కృష్ణయ్య, తహర్ అలీ తదితరులు పాల్గొన్నారు.ముస్లిం మైనార్టీ కమిటీ హాల్‌లో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. జామే మజీద్ కమిటీ అధ్యక్షుడు గులాం దస్తగీర్, ఏక్బాల్ షమీం, కాజా మైనద్దీన్, మొజాన్ అమీర్ అలీ, మైనారిటీ యూత్ ఇస్మాయిల్, జహూర్ సాదిక్ తదితరులు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ చేసి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చి ప్రజాస్వామ్య గణతంత్రం అవతరించిందని, అందుకే ఈ రోజును రిపబ్లిక్ డేగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.

# 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు కార్యాలయల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ





**పెద్దపల్లి, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మచ్చ అరుణ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి నేరేడుగోమ్మ సాగర్ రావు, ఉప సర్పంచ్ పర్లపల్లి రవి కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయుడు అశోక్ రాజ్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్యం రాజ్యాంగ రూపంలో ప్రజలకు లభించిందని, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించి విధులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.గొల్లపల్లి గ్రామంలో ఎల్ఐసీ ఏజెంట్లు, ఎల్ఐఏఎఫ్ఐ సభ్యులు తమ సొంత భవనంలో తొలిసారిగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఏజెంట్స్ అధ్యక్షుడు సుభాష్ తివారి మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, మచూరిటీ, సరెండర్, డెత్ క్లెయిమ్ వంటి అంశాల్లో త్వరితగతిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు



సాగి ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి దువాసి రవీందర్, కోశాధికారి గున్నాల శ్రీహరి, మీడియా ప్రతినిధి ఎడ్ల లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్లు హన్మంత్ రావు, యెల్లంకి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమ్దాని తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.జిల్లాలో 24,603 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి 86,734 మంది పేదలకు సన్న బియ్యం అందజేశారు. 1.3 లక్షల రైతుల నుండి 3.10 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లు కొనుగోలు చేసి 137.81 కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశారు. మహాలక్ష్మీ పథకం క్రింద 9.30 లక్షల గ్యాస్ సిలిండర్లను 26.31 కోట్ల సబ్సిడితో పంపిణీ చేశారు.గృహజ్యోతి పథకం క్రింద 1.34 లక్షల కుటుంబాలకు 111.55 కోట్ల సబ్సిడితో ఉచిత విద్యుత్ అందించారు. ఆరోగ్య రంగంలో 91.14 కోట్లతో 37,053 మంది రోగులకు శస్త్రచికిత్సలు నిర్వహించారు. గోదావరిఖని, మంథని, నంది మేడారం, జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.అదనంగా, 6166 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, 7716 స్వశక్తి సంఘాలకు 477.86 కోట్ల బ్యాంకు లింకేజ్ రుణాలు అందించారు. మహిళలకు వ్యాపార శిక్షణ కోసం రంగంపల్లి వద్ద వీ-హబ్ కేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిపి రాంరెడ్డి, అదనపు కలెక్టర్లు జే. అరుణ శ్రీ, డి. వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై దళిత సంఘాల ఆగ్రహం






**పెద్దపల్లి, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే పూల్‌సింగ్ బరయ్యా మహిళలను కించపరుస్తూ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై పెద్దపల్లి దళిత సంఘాల నేతలు తీవ్రంగా స్పందించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కినట్లేనని వారు మండిపడ్డారు.పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించిందని, మహిళల రక్షణ కోసం ప్రత్యేక ఆర్టికల్స్‌ను పొందుపరిచారని గుర్తు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు ముందుకు రావాలని, కానీ కొంతమంది నాయకుల దురహంకారం ఇంకా తగ్గలేదని వాపోయారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మికి అంబేద్కర్ పుస్తకం అందించి ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ సోసైటీ ఫౌండర్ లింగమల్ల శంకరయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కొంకటి లింగమూర్తి, మహిళ సంఘం నాయకురాలు రామలక్ష్మీ, భాగ్యలక్ష్మి, విజయ, సూర్య, శీర్ష తదితరులు పాల్గొన్నారు.

## నక్సలైట్లను అరెస్టు చేసిన పోలీసులకు ఘన సత్కారం




**అచ్చంపేట, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రజాబలం క్యాంప్ ఆఫీస్‌లో నక్సలైట్లను అరెస్టు చేసిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ నెల 24న నక్సలైట్లను చాకచక్యంగా అరెస్టు చేసిన డిఎస్పి పల్లె శ్రీనివాసులు, సిఐ నాగరాజు, ఎస్సై సద్దాం హుస్సేన్‌లను ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నల్లమల ప్రాంతంలో ఎలాంటి సంఘవిద్రోహ లేదా అసాంఘిక కార్యక్రమాలకు తావు ఇవ్వబోమని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తోందని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రహదారితో మనోహరాబాద్ ప్రజలకు నానా అవస్థలు

**మనోహరాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ రాకపోకలకు కీలకమైన ఈ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో అదుపుతప్పి వాహనాలు పడిపోవడం, ప్రయాణికులకు గాయాలు కావడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలవడంతో ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.గ్రామ పంచాయతీ అధికారులు, పాలకులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే రహదారి మరమ్మతులు చేపట్టి, సురక్షిత రాకపోకలకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు.

## ఉత్తమ సబర్డినేటర్ గా ప్రశంస పత్రాలు అందుకున్న మల్లేష్



**వెల్దండ జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండమండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో సబార్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ కి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఉత్తమ సభార్డినేటర్ గా ప్రశంస పత్రాన్ని అందజేసిన నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, చేతుల మీదుగా అందజేశారు. ఉత్తమ సబర్డినేటర్గా గుర్తించి ప్రశంస పత్రాన్ని అందజేసిన ఎంపీ మల్లు రవి,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి - గాలిపల్లి నర్సయ్య



**పాలకుర్తి ,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో ఈ నెల 27 నుండి 30 వరకు జరగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ గాలిపల్లి నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ ఆలయ అభివృద్ధి కోసం 20 లక్షల నిధులు మంజూరు చేయగా, గ్రామ పంచాయతీ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలతో బోర్ వెల్స్, టాయిలెట్స్ నిర్మించారు. అదనంగా బసంతనగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ సహకారంతో ఆలయానికి రంగులు, ఐరన్ స్వాగత తోరణాలు, హైమస్ లైట్లు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, అల్ట్రాటెక్ కంపెనీకి సర్పంచులు బండి శ్రీనివాస్, తోట స్వప్న మహేష్, అన్నం లక్ష్మీ నారాయణ, ఉప సర్పంచులు ఒడ్నాల జ్యోతి రాజు, బండి సాగర్, బండ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపల్లి తిరుపతి, మాజీ ఎంపీపీ ఎర్రం స్వామి, మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ తుంగ నర్సయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# యాగంటిదేవస్థానం నందు పల్లకి సేవ



**బనగానపల్లె, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బనగానపల్లె మండలం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నేడు సోమవారం సందర్భముగా స్వామిఅమ్మవార్ల పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో గణతంత్ర వేడుకలు ఉత్సాహంగా












**హుస్నాబాద్/పాలకుర్తి/అక్కనపేట/చిగురుమామిడి /గన్నేరువరం, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : గణతంత్ర దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. అక్కనపేట మండలం మలిచేరు తండాలో నర్సింగ్ తండా స్కూల్‌లో పిల్లలకు బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచ్ మహేందర్, ఉప సర్పంచ్ విఠల్, గ్రామ కార్యదర్శి అనుష, హెచ్ఎమ్ రాధికతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. గ్రామ ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి, మహిళా సంఘాల ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు డిక్షనరీలు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాలకుర్తి మండలం బసంతనగర్‌లో విద్యుత్ ఉద్యోగులకు ప్రతిభ పురస్కారాలు లభించాయి. వడ్లకొండ గంగాధర్, మానాల ప్రసాద్, వరాల శ్రీనివాస్, కుందారపు



ప్రవీణ్, కిరణ్‌లకు గుర్తింపు లభించింది. అదే మండలంలోని అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గన్నేరువరం మండలంలో కూడా కొత్తగా ఎన్నికైన సర్పంచులు జెండా ఆవిష్కరించి, ప్రజలతో కలిసి వేడుకలు నిర్వహించారు. హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు భుక్య సంపత్ నాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని సతీష్, స్థానిక నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ విలువలను గుర్తుచేసే మహత్తర దినమని పేర్కొన్నారు. రాములపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో సీసీ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. బస్ స్టేషన్ అభివృద్ధి, కొత్త బస్సుల ఏర్పాటు, కార్మికుల సమస్యల పరిష్కారం, కొత్త డిపోలు ఏర్పాటు వంటి అంశాలను ఆయన వివరించారు.

# తపస్విని స్కూల్ వేదికగా నీలగిరి ఎక్స్ ప్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ

### -జీతాలు లేకున్నా ప్రజల కోసం జీవనం సాగిస్తున్నవారు రిపోర్టర్లే అంబటి స్వామి




**వనపర్తి,జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న తపస్విని ప్లే స్కూల్ వేదికగా నీలగిరి ఎక్స్ప్రెస్2026 క్యాలెండర్ను టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జీతాలు లేకున్నా, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజల కోసం, నిజమైన వార్తల కోసం జీవనం సాగిస్తున్నవారు రిపోర్టర్లే" అని అన్నారు. ఇటీవలి కాలంలో చిన్న పత్రికలు నిష్పక్షపాత వార్తలు, స్పాట్ న్యూస్‌ను వేగంగా ప్రజల ముందుకు తీసుకొస్తూ ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పత్రికల్లో పనిచేస్తున్న రిపోర్టర్ల సేవలు అభినందనీయమని, వారిపై తనకు ప్రత్యేక గౌరవం, అభిమానముందని అంబటి స్వామి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి, నీలగిరి ఎక్స్ ప్రెస్ రిపోర్టర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, వరలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మల్కాజ్‌గిరిలో ఫిబ్రవరి 1న రన్ ఫర్ భారతమాత




**మల్కాజ్‌గిరి,జనవరి 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేశభక్తి, జాతీయతను ప్రోత్సహిస్తూ గత ఎనిమిదేళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్న రన్ ఫర్ భారతమాత 5ఖ రన్ తొమ్మిదవ వార్షికోత్సవం ఫిబ్రవరి 1, 2026 ఆదివారం ఉదయం 6 గంటలకు సఫిల్‌గూడ మినీ ట్యాంక్ బండ్ చౌరస్తాలో ప్రారంభం కానుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం వేలాది మంది యువత, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేస్తున్నారు. ఈసారి కూడా భారీ సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు కేవలం రూ. 20మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా కల్పించబడింది.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



**వినోభా నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామికి రథసప్తమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు, ఆదిత్య హృదయ పారాయణం, పాలు పోగించడం, అర్చనలు ఘనంగా నిర్వహించారు. పండితులు రథసప్తమి విశిష్టతను భక్తులకు వివరించి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.



బిజెపి మంచాల మండల కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.

# సైనికులకు ఉచిత న్యాయ సేవల అవగాహన సదస్సు

**కరీంనగర్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని సైనిక్ వెల్ఫేర్ భవన్‌లో వీర్ పరివార్ సహాయతా యోజన పథకంపై అవగాహన సదస్సు జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తణుకు మహేష్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన, అంగవైకల్యం పొందిన, అలాగే ఉద్యోగంలో ఉన్న సైనికుల కుటుంబాలకు ప్రత్యేకంగా న్యాయ సహాయ కేంద్రం ఏర్పాటు చేసి ఉచిత న్యాయ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రంలో




ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటీర్ సేవలందిస్తున్నారని చెప్పారు. ఆస్తి, పెన్షన్, ఇతర చట్టపరమైన సమస్యలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా సహాయం అందిస్తుందని, ఎటువంటి న్యాయ సలహా కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పానెల్ న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, శాంతి కుమార్, అశ్విని, సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. మోహన్, జనరల్ సెక్రటరీ టి. శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**యాచారం జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో జాతీయ జెండా ఎగరావేసిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొప్పు బాష తో పాటు బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ , గొల్లపల్లి జంగయ్య గౌడ్ , బిజెపి మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ , శ్రీనివాస్ గుప్త, సంతోష్ గుప్త, దేవరకొండ శ్రీనివాస్,సందీప్ రెడ్డి, రవీందర్ గుప్త, మాస్కు అబ్బయ్య, రామ కృష్ణ,నర్సింహా చారీ,తదితరులు పాల్గొన్నారు

### అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే
### సామాన్యుడికి సైతం సమాన హక్కులు : కోశికె ఐలయ్య



**తుర్కయంజాల్ , జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సాయి ప్రియ నగర్ కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కోశికె.ఐలయ్య పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంతరం జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిప్రియ నగర్ కాలని ప్రధాన కార్యదర్శ , కోశాధికారి కాలని సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేసిన పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త




**ఇబ్రహీంపట్నం , జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు యాచారం మండల పరిధిలోని నక్కర్త- మేడిపల్లి ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధనోపాధ్యాయులు గంగుల మమత ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరీ రవీందర్ గుప్త పాల్గొని రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో విజేతలకి పీఆర్జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సంధ్భంగా రవీందర్ గుప్త మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనదని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఈ రాజ్యాంగం వల్లే నేడు సామాన్యుడికి సైతం సమాన హక్కులు, రక్షణ దక్కుతున్నాయని కొనియాడారు.1950 జనవరి 26న మన దేశం పరిపూర్ణ గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా నవ సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ , ఉప సర్పంచ్ దేంది మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, సీపీఐఎం మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహ్మా ఉపాధ్యాయురాలు అరుణ , మాజీ ప్రజా ప్రతినిధులు ,విద్యార్థులు తల్లిదండ్రులు కాలని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు











**కరీంనగర్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లాలో వివిధ సంఘాలు, సంస్థలు, రాజకీయ పార్టీలు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.వాసవి వనిత ఏంజిల్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రీజియన్ చైర్‌పర్సన్ రాచమల్ల గాయత్రి, సెక్రటరీ పాల్తెపు శ్రీలత, ప్రెసిడెంట్ రావికంటి భాగ్యలక్ష్మి, సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి గేయాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. చింతకుంటలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జీవి రామకృష్ణ రావు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ జెండా ఆవిష్కరించారు. భారత్ మాతాకి జై నినాదాలతో స్వాతంత్ర్య పోరాట మహనీయులను స్మరించారు. హైందవ విజన్ కేర్ సంస్థలో డా. జగన్మోహన్ జక్కుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ప్రజలు, వ్యాపారులు, స్నేహితులు పాల్గొని దేశభక్తి గీతాలతో వాతావరణాన్ని మార్మోగించారు. టీఎన్జీవోలు ఆధ్వర్యంలో కూడా వేడుకలు జరిగాయి. అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరించి మహనీయుల త్యాగాలను స్మరించారు. కలెక్టర్ పమేలా సత్పతికి రాష్ట్రస్థాయి విశిష్ట అవార్డు లభించడంతో ఆమెను ఘనంగా సత్కరించారు.బీజేపీ జిల్లా కార్యాలయంలో గంగాడి కృష్ణారెడ్డి జెండా ఆవిష్కరించి రాజ్యాంగ విలువలను పాటిస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మేడిపల్లి సత్యం జెండా ఆవిష్కరించి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ అని గుర్తుచేశారు.

ప్రభుత్వ పాఠశాలలు, ఎన్సీసీ క్యాడెట్ల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సిపిఐ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ పంజాల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించగా, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రసంగించారు.

## అంగరంగ వైభవంగా
# గణతంత్ర వేడుకలు

**మిర్యాలగూడ, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మొదట మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి పాల్గొన్న బత్తుల లక్ష్మారెడ్డి, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. రిటైర్డ్ ఆర్మీ అధికారులను ఘనంగా సన్మానించారు.తరువాత ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రాజీవ్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌తో కలిసి సానిటేషన్ కార్మికుల కోసం 100 కొత్త తోపుడు



బండ్లను, నూతన జనరేటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "దేశం 1950 జనవరి 26న గణతంత్రంగా అవతరించిన చారిత్రక దినాన్ని స్మరించుకుంటున్నాం. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుందాం" అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేసేందుకు కట్టుబడి ఉన్నానని, ఐక్యత, శాంతి, ప్రజాస్వామ్య బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

### పిసిసి సభ్యులు, లయన్స్ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్




**కడ్తాల్, జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో కీ "శే" అయిళ్ల శంకరయ్య గౌడ్ 34 వ వర్ధంతి సందర్భంగా కడ్తాల బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి చెన్నకిషన్ రెడ్డితో కలిసి పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని ఆయన అన్నారు ఆకలితో అలమటిస్తున్న వారికి ఆకలి తీర్చడం ఎంతో పుణ్యకార్యము, అన్న ప్రసాద కార్యక్రమం వల్ల బస్టాండ్ ఆవరణలో ఉన్న వారికి గాని బాటసారరులకు గాని నిరుపేదలకు గాని ఎంత దోహదపడుతుందని ఆయన అన్నారు. నియోజవర్గ స్థాయిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారు చేపట్టే సేవా కార్యక్రమలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ వారు చేపట్టే సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ప్రతి ఒక్క లయన్ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి సేవలు అందించడం నిదర్శనమని ఆయన అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆదర్శనమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 400 మందికి అన్నదానం చేసినట్టు క్లబ్బు పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ జి చెన్నకేశవరెడ్డి, క్లబ్ అధ్యక్షులు కే గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంప శ్రీను, సింగల్ చైర్మన్ గంప వెంకటేష్, లైన్స్ క్లబ్ సభ్యులు చేగురి వెంకటేష్, జహంగీర్ అలీ, బిచ్య నాయక్, డిఎంఎల్ శంకర్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ లయన్స్ క్లబ్ పిఆర్ఓ పాషా పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



**తలకొండపల్లి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. వారి ప్రతిభను గుర్తించి 50 మంది విద్యార్థులకు బాల్ పాయింట్ పెన్నులను పెరుమాండ్ల వాసు, సురేష్ బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి పౌరులు. ఉపాధ్యాయులు చెప్పే జ్ఞానాన్ని నేర్చుకొని, మీలోని నైపుణ్యాలను వెలికితీసి విజ్ఞానవంతులుగా ఎదిగి దేశానికి గర్వించదగిన పేరు ప్రతిష్టలు తీసుకురావాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పేరుమాండ్ల లలితమ్మ, హెచ్ఎం ఝాన్సీ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## కడ్తాల్ గిరిజన భవన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- గిరిజన భవన్ లో జెండా ఆవిష్కరణ**
**- పాల్గొన్న సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, గానుగుమర్ల తండా ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్**



**కడ్తాల్, జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గణతంత్ర దినోత్సవ వేడుకలను పుర్కరించుకుని రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని గిరిజన భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, ఉప సర్పంచి జర్పుల లక్పతి నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు అందించిన మౌలిక హక్కులను, కాపాడుకుంటూ, ప్రథమిక విధులను నిర్వహిస్తూ, దేశ అభివృద్ధికి కృషి చేద్దాం అని ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మార్కెట్ డైరక్టర్ నరేష్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి బిక్యా నాయక్, కడ్తాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర సంకృత అధ్యక్షులు భీమ్లలాల్ నాయక్, ఎల్ పి హెచ్ రాష్ట్ర విద్యార్థి సేన అధ్యక్షులు జైపాల్ నాయక్, సర్పంచ్ సేవ్య నాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్, మోత్య నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, కోటియా, శ్రీను నాయక్, భీమన్, రాజు, గోపి, రవి, నాగార్జున్, కిషన్, హరి లాల్, నాగేష్, మునా, పవన్, కిరణ్, ఉద్యోగ సంఘాలు, విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, గిరిజన నాయకులు, యువకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



మంచాల గ్రామంకి నగర్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

## ఘనంగా కడ్తాల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**








**కడ్తాల్, జనవరి 26 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
కడ్తాల్ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయితీలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కడ్తాల్ జెండా వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జయశ్రీ, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ గంగాధర్, మండల పరిషత్ వద్ద ఎంపిడిఓ సుజాత, వివిధ కార్యాలయ వద్ద ఆయా శాఖల అధికారులు జెండాలను ఎగురావేశారు. అన్ని గ్రామ పంచాయితీలలో సర్పంచిలు జెండాలను ఆవిష్కరించారు. ఆయా పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాలు పాఠశాలలు, వసతి గృహాలు, కుల సంఘాల వద్ద జెండాలను ఆవిష్కరించారు.

## అమ్మడి,కొత్త డెమో ఫిలిమ్ పోస్టర్ రిలీజ్

**డోన్ రూరల్ జనవరి 26 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్) :**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమ్మడి, అనే కొత్త డెమో ఫిలిమ్ పోస్టర్ ను డోన్ డిఎస్పి, శ్రీనివాస్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు, ఈ సినిమాను పంచముఖ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఇటీవల కాలంలో మహిళలు, బాలికలపై జరిగే గృహ హింస, అత్యాచారాలు మరియు ఇతర లైంగిక దాడుల పట్ల అవగాహన పెంచడమే, ఈ అమ్మాడి , అనే మూవీ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ , దుర్గ డైరెక్టర్ & రైటర్ , చందుశేఖర్ అసిస్టెంట్ డైరెక్టర్ ,రామ్ జీవన్ అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ ఫోటోగ్రఫీ అశోక్, రిపోర్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు



కొండపాకలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పేదవాడికి చేరాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చి రెడ్డి .**





**దేవరకొండ జనవరి 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
భారత రాజ్యాంగ పలాలు ప్రతి పేదవాడి దరి చేరాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం 77వ, గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా డిండి మండలం లోని సిపిఐ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సీనియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకటరమణ ఎగరవేశారు .ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ గౌరవప్రదంగా మేరగాలని భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని భారతదేశానికి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా జనవరి 26ను జరుపుకోవడం దేశ ప్రజలకు పండగ రోజని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రామదాసు కనకాచారి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనోద్దీన్, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు, ఎనమల్ల నవీన్, నాయకులు దుబ్బ శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



**మంచాల, జనవరి 26(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచాల మండల కేంద్రంలోని వికలాంగుల పునరావాస కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేడుకల్లో మండల సమైక్య అధ్యక్షురాలు శ్రీలత, ఏఎఫ్ఎం శేఖర్, ఎన్‌హెచ్ సిలాల్ సింగ్, గ్రామపంచాయతీ సభ్యులు ఏరుకొండ మహేష్, ఏడుకొండ రచన, బాలరాజ్, శేఖర్, అశ్వల మాధవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువకులు, వికలాంగులు, నాయకులు మరియు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాలస్వామి రథోత్సవం



**కడ్తాల్, జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
మండల పరిధిలోని మక్తమాదారం శ్రీ వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో అలంకరించారు. సోమవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం నిర్వహించారు. రథంపై ఉత్సవ విగ్రహాలు ఉంచి తాళ్లతో లాగి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ధర్మకర్త వింజమూరి రామానుజచార్యుల ఆధ్వర్యంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

# దేవరకొండ మున్సిపల్ సిబ్బంది జహంగీర్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు ప్రదానం

**దేవరకొండ, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్): (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు పురస్కారాలను అందజేసింది. ఇందులో భాగంగా దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ జహంగీర్ తన అంకితభావంతో కూడిన సేవలకు గాను జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగి అవార్డుకు ఎంపికయ్యారు. వేడుకల అనంతరం ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ చేతుల మీదుగా జహంగీర్ ఈ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మున్సిపల్ పరిధిలో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడమే కాకుండా, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ సకాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి జహంగీర్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన ప్రదర్శిస్తున్న క్రమశిక్షణ, నిబద్ధత తోటి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం వంటి ప్రతిష్టాత్మక వేదికపై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం పట్ల జహంగీర్‌పై అభినందనల జల్లు కురుస్తోంది. మున్సిపల్ ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి రక్షణ

**చిలుక మధుసూదన్ రెడ్డి**



**ఇబ్రహింపట్నం , జనవరి ( 26 నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, రాజ్యాంగ విలువలను తూచా తప్పకుండా పాటించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ  అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో మువ్వన్నెల జాతీయ పతాకం ను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్  చిలుక మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంబేద్కర్ రాజ్యాంగమే దేశానికి రక్షణ అని అన్నారు. దేశం నేడు ప్రశాంతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఉందంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం  అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు అధికారులు సిబ్బంది వర్తకులు తదితరులు ఉన్నారు.

## యాచారం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**యాచారం , జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**




యాచారం మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యాచారం గ్రామపంచాయతీ లో జాతీయ పతాకం ఎగురవేసిన సర్పంచ్ మస్కు అనిత శరణం. ఈ సంధ్భంగా మాట్లాడుతూ....భారత రాజ్యాంగం మనకు అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, యువత దేశ సేవలో ముందుండాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు పాల్గొని జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా ణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహింపట్నం , జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహింపట్నం నియోజకవర్గం  ఉప్పరి గూడ లో వాటర్ ప్లాంట్ దగ్గర ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని B,R R ఫౌండేషన్ సభ్యులు గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం మరియు స్కూలు విద్యార్థులు గ్రామ ప్రజలందరి సమక్షంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి  జాతీయ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరుల హక్కులు, బాధ్యతలు, కర్తవ్యాలు పరిరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తుందని రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల అమలు ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి.

---

## మనోహరాబాద్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మనోహరాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీర్ల అనూష భాస్కర్ యాదవ్, ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు పరశురామ్, రమేష్, శ్రీశైలం, యాదగిరి, సంధ్య, రమ్య, తహసీల్దార్ ఆంజనేయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రూపా గౌడ్, ఎంఈవో వెంకట స్వామి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోష్ణ, డాక్టర్ సమతా, సిహెచ్ఓ బాల్ నర్సయ్య, ఎఎన్ఎం వినోద, పిహెచ్సీ సిబ్బంది, మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## నల్లగొండ కలెక్టరేట్ లో గణతంత్ర వేడుకలు

**నల్లగొండ ,జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్గొండ కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆయన జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మొయినాబాద్, చిన్న మంగళారం స్కూళ్లలో ఫర్నిచర్ అందజేత

**మొయినాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొయినాబాద్ ప్రాథమిక పాఠశాల, చిన్న మంగళారం పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం ఫర్నిచర్ కుర్చీలు అందజేశారు. మొయినాబాద్ స్కూల్‌కు షాద్నగర్ ప్రముఖ వ్యాపారవేత్త గాజవాడ నరసింహులు, చిన్న మంగళారం స్కూల్‌కు ఫరూక్‌నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, గాజవాడ నరసింహులు గతంలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్, సామాజిక కార్యకర్త నీల రవీందర్, మొయినాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, మండల సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## హిందూ దేవాలయాలపై దాడులు ఖండించిన బిజెపి నాయకులు

**ఫరూక్‌నగర్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



: ఫరూక్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామంలోని పురాతన అమ్మవారి దేవాలయం ముందు గుడి ధ్వంసం ఘటనపై బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య తీవ్రంగా స్పందించారు. వారు ఆలయాన్ని సందర్శించి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాలపై ఒక ఎజెండా ప్రకారం దాడులు జరుగుతున్నా, నిందితులను పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారని విమర్శించారు. మతిస్థిమితం లేని వ్యక్తులపై కేసులు మళ్లించి అసలు దోషులను వదిలేస్తున్నారని ఆరోపించారు. జానంపేట, నర్సప్పగూడ శివాలయాలపై గతంలో జరిగిన దాడులను గుర్తుచేస్తూ, ఇప్పటివరకు ఒక్కరినైనా దోషిగా నిర్ధారించలేదని అన్నారు. ఇకనైనా పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి దోషులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూ సంఘాలు ఏకమై తీవ్ర ఆందోళనలు చేపడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కక్కునూరి వెంకటేష్ గుప్త, వంశీకృష్ణ, చెట్ల వెంకటేష్, ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, మండల అధ్యక్షుడు పిట్టల సురేష్, అత్తాపురం మహేందర్ రెడ్డి, మల్చలం మురళీ, వెంకనోళ్ల వెంకటేష్, విట్యాల నర్సింహా, కుడుముల బాల్ రాజ్, కడావత్ రాజు, కావలి అంజయ్య, సందీప్ మరియు పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

---



షాద్‌నగర్, న్యూ సిటీ కాలనీలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.



77వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు సిద్దిపేట లోని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ ,జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజల భద్రతకు అంకితంగా పనిచేయాలని సూచించారు పోలీసు సిబ్బందికి, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, పోలీస్ అధికారుల సంఘం పాల్గొన్నారు.

## తిప్పర్తి మోడల్ స్కూల్ నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నల్లగొండ, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల నందు ఘనంగా నిర్వహించారు జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులతో జాతీయ గీతాలాపన, రాష్ట్ర గీతాలపన చేశారు. నవంబర్ 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్తి వందేమాతర గీతాలాపన చేశారు అనంతరం విద్యార్థులు స్లోగన్ తో దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు విద్యార్థులు వివిధ భాషల్లో ఇచ్చిన స్పీచ్ లు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవంలో హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్

బిఎస్పిఎస్ స్టేట్ ప్రెసిడెంట్ కొర్ర చందు నాయక్.



**దేవరకొండ జనవరి 26.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ మండలం కోర్ర తండా గ్రామపంచాయతీ 77వ గణతంత్ర దినోత్సవంలో అంగన్వాడి సెంటర్లో మరియు గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ ముందుగా 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వాలను గౌరవిస్తూ మహనీయుల త్యాగాలను స్మరిస్తూ దేశ సమగ్రత కోసం ప్రతి ఒక్కరు పునారంకితం కావాలని, భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఆత్మగౌరాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలుకి వచ్చిన ఈ శుభవేళ దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొర్ర తండ సెక్రెటరీ మారుపాకల కవిత, సర్పంచ్ రాజేందర్, ఉప సర్పంచ్ కోర్ర భాస్కర్, మరియు వార్డు మెంబర్లు, మాజీ సర్పంచ్ నార్యానాయక్ గ్రామ పెద్దలు కొర్ర శంకర్ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు లచ్చిరాం నాయక్, కొర్ర బిచ్య నాయక్, కొర్ర తండ గ్రామపంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం

తీదేడు గ్రామ ప్రజలందరికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి .



**దేవరకొండ జనవరి 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం
77 వ గణతంత్ర దినోత్సవం (జనవరి 26) సందర్భంగా తీదేడు గ్రామ పంచాయతీ కార్యాలయం,అంగన్వాడి కార్యాలయాలు,మండల పరిషత్ పాఠశాల మరియు జిల్లా పరిషత్ పాఠశాలలలో ఎగురవేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ గ్రామ ప్రజలందరికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించింది వారి మేధోకృషితోనే మన రాజ్యాంగం రూపుదిద్దుకుంది ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం మనందరికి గర్వకారణమన్నారు.రాజ్యంగం మన భారత దేశానికి అత్యున్నత చట్టం,మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మన రాజ్యాంగం పితామహుడని మనం ఎల్లప్పుడూ మన రాజ్యాంగాన్ని గౌరవించాలని అన్నారు.నేను భారతదేశ పౌరురాలిగా గర్వపడుతున్నాను.మన పాఠశాల అభివృద్ధి కోసం నా శాయశక్తులా పనిచేస్తానని హామి ఇస్తున్నాను.మన పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని దయచేసి చదువును కష్టంతో కాకుండా ఇష్టం చదవాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు,ఉలుపాల శేఖర్ రెడ్డి,సోనగంటి గొవర్ధనాచారి,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్,సందె లక్ష్మయ్య, మర్ల యాదగిరి యాదవ్, శివర్ల పర్వతాలు యాదవ్,ప్రధానోపాధ్యాయులు గడ్డం సురెందర్,సత్తయ్య,మాజీ సర్పంచ్లు,మాజీ ఉప సర్పంచ్లు,గ్రామ పెద్దలు,మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు విప్లవకు పదివేల నగదు బహుమతి పురస్కారం.



**ఎలిగేడు, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )** పద్మశాలి సంఘం ఎలిగేడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో 77వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల హరిత విప్లవ వికసిత్ భారత్ జాతీయస్థాయిలో ఎంపికై ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో పాల్గొన్న ఎలిగేడు గ్రామానికి చెందిన కోడూరి విప్లవను సన్మానించి 10000 (పదివేలు )నగదు బహుమతిని అందజేశారు. మరియు గ్రామపంచాయతీ ఎన్నికల్లో వార్డ్ సభ్యునిగా గెలుపొందిన మామిడాల రమేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోడూరు సత్యనారాయణ ,మాజీ ఎంపిటిసి బూర్ల సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, పద్మశాలి సంఘం నేతలు బూర్ల వెంకట సత్యం, ఉస కోయిల భూపతి, బింగి రాజు, కోడూరు ఆంజనేయులు, అకౌంటెంట్ సత్యం, కట్ల ప్రకాష్, మీరు రాజేశం, పోరండ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దేవరకొండ జనవరి 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జాతీయ పథకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, రాజ్యంగా నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం

**ఎలిగేడు, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండల కేంద్రంలో కోట కార్తీక్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేష్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ విజేతలుగా నిలిచిన రైసింగ్ టైటాన్స్ ను రన్నర్ గా నిలిచిన యువ వికాస్ జట్ల క్రీడాకారులను వారు అభినందించారు.



అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మెమెంటోస్ తో పాటు విన్నర్ జట్టుకు 5000 రన్నర్ జట్టుకు 2500 నగదును అందించినట్లు వారు తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి సుధాకర్, సత్యం, వార్డు మెంబర్స్ ఆర్గనైజర్స్ యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేవరకొండ పోలీసులకు గర్వకారణం

### పీఎస్ పీసీ కే. సతీష్‌కు ప్రశంసా పత్రం.



**దేవరకొండ జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణలో విశేష ప్రతిభ కనబరిచిన దేవరకొండ పీఎస్ పీసీ 4096 కే. సతీష్ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికయ్యారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మరియు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కనబరుస్తున్న నిబద్ధతకు ఈ గుర్తింపు లభించడం పట్ల తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**దేవరకొండ జనవరి 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని పిఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ,77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు వ విద్యార్థులందరికీ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతీయులకు స్వేచ్ఛ కరువైంది దీనికి అనుగుణంగా లిఖిత పూర్వకంగా రాజ్యాంగం అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకోర్చి అతిపెద్ద లిఖిత రాజ్యాంగం రచించారని అంబేద్కర్ సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్యాంసుందర్ , చింత బిచ్చయ్య,పి.జగన్నాథ్,రమామైసొల్లా, సుశీల, వెంకటేశ్వర్లు,ఎన్.ఎన్.విజయ్ కుమార్,సోమయ్య, చెన్నయ్య, బాలకృష్ణ, రాజు,రుంషా, రమేష్,శ్రీలత, శ్రీనివాస్,విజయ్,పిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగుర వేసిన ఎమ్మెల్యే



**ఆమనగల్లు, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్, గాంధీజీ, నెహ్రూ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. జై జవాన్ జై కిసాన్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, కాంగ్రెస్ నాయకులు మానయ్య, జగన్, యాట నర్సింహా,కాయితి చెన్నారెడ్డి,గుర్రం కేశవులు, ధనుంజయ్య, కండె రంగయ్య, అప్పం శ్రీను,మెకానిక్ బాబా, ఖాదర్ ఖాద్రీ, ఖాదర్, మైసయ్య, కృష్ణ నాయక్, ప్రసాద్, ఒగ్గు మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్ గౌడ్, నాసర్,మహేష్, అలీం,కరీం,శ్రీశైలం, శ్రీకాంత్, ఫరీద్, సురేష్ నాయక్,రఫీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




నర్సాపూర్ లో జెండా వందనం చేస్తున్న సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్.

## మహబూబాబాద్‌లో గణతంత్ర వేడుకలు



**మహబూబాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. ఉత్తమ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతు భరోసా, మహాలక్ష్మి, గృహ జ్యోతి వంటి పథకాలను వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోగా, వివిధ శాఖల స్టాల్స్‌ను సందర్శించారు.కార్యక్రమంలో ఎస్పీ శబరీష్, ఎమ్మెల్యే మురళీ నాయక్, అధికారులు, సమరయోధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**మహబూబాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ మెడికల్ భవనంపై 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పేరాల సంపత్‌రావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోనే అత్యంత గొప్ప రాజ్యాంగం మన భారత రాజ్యాంగం. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలకు కట్టుబడి స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో జీవిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలి" అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సోమా పురుషోత్తం, కోశాధికారి బెజ్జగం రాజు, సలహాదారులు రామకృష్ణారావు, మురళి, రవి, శ్రీకాంత్, సతీష్, తిరుపతి రెడ్డి, సునీల్, దాసు, సురేష్, రాకేష్, నరేందర్, వెంకట్, మధు, కార్తీక్, అమరేందర్ రెడ్డి, వేణు, జగదీష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల నేపథ్యంలో వ్యాసరచన పోటీలు

### విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన సిఐ



**కడ్తాల్, జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా, కడ్తాల్ మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలలో మొదటి, రెండవ మరియు మూడవ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు 26 జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా కడ్తాల్ పోలీస్ స్టేషన్ సిఐ గంగాధర్ సర్టిఫికెట్లు, షీల్డులు మరియు మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కస్తూర్బ గాంధీ స్కూల్ నుండి షాలిని, రాధిక మరియు ప్రగతి టాలెంట్ స్కూల్ నుండి అంజు శ్రీ, వర్షిణి అనే విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. వ్యాసరచన పోటీల నిర్వహణలో కోఆర్డినేటర్‌గా సహకరించిన లియో క్లబ్‌కు చెందిన శ్యామ్ ని, వారి సేవలను గుర్తిస్తూ సీఐ గంగాధర్ గారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, "రోడ్డు భద్రతపై విద్యార్థులలో అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింతగా నిర్వహిస్తామని" తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడంలో ఒక ముందడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్సై వరప్రసాద్, ఎస్ఐ చంద్రశేఖర్, రెండు స్కూల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహింపట్నం , జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం ప్రజా భవన్(క్యాంపు ఆఫీస్)లో త్రివర్ణ పతాకాన్ని . ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఇబ్రహింపట్నం నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మాతృభూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగప్రాయంగా అర్పించిన ఫలితంగా మనకు భారత రాజ్యాంగం లభించిందని తెలిపారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ....భారతదేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు గణతంత్ర దినోత్సవం అత్యంత విశిష్టమైనదని అన్నారు. ఆ మహానీయులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ విలువలు, ఆశయాలకు లోబడి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఎలాంటి భేదాభిప్రాయాలు లేని సమానత్వ భారత నవసమాజం కోసం రాజ్యాంగం రచించబడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి




**కల్వకుర్తి, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఎన్‌సిసి విద్యార్థులతో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు బస్టాండ్ వరకు నినాదాలతో ప్రజల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతను చైతన్యం చేశారు. అనంతరం ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు.సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ, "18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి. ఓటును డబ్బుకు అమ్మకూడదు. వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**మహబూబాబాద్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా ఎస్పీ డా. శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమని, విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ జన్మదిన వేడుకలు

**కడ్తాల్, జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: కడ్తాల్ మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలోని ఓ గార్డెన్ లో బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆనంద్ కేకు కట్ చేశారు. ఈ వేడుకల్లో మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొని శుభాకంక్షాలు తెలిపారు.



# ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్‌సీసీ కేడెట్ అభిరామ్

**ఎలిగేడు, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి నాగరాజు-శివజ్యోతి దంపతుల కుమారుడు అక్కనపల్లి అభిరామ్ ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్‌సీసీ కేడెట్‌గా పాల్గొని గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. 9 బెటాలియన్ తెలంగాణ, కరీంనగర్ ఎన్‌సీసీకి చెందిన అభిరామ్, కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఏకే. జయంత్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే క్యాంప్ (=ఔజ) విధుల్లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కల్నల్ ఏకే. జయంత్ మాట్లాడుతూ, ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి, ముఖ్యంగా కరీంనగర్ 9 బెటాలియన్ ఎన్‌సీసీకి చెందిన కేడెట్ పాల్గొనడం ఎంతో గర్వకారణమని తెలిపారు.




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో అభిరామ్ తన క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తిని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నాడు.
అభిరామ్ యొక్క అంకితభావం, క్రమశిక్షణ, నిరంతర శ్రమకు ఇది నిదర్శనమని ఆ వేడుకల్లో పాల్గొన్న ఆయన తల్లిదండ్రులు అక్కినపల్లి నాగరాజు శివజ్యోతి మాట్లాడుతూ మాకు ఇంతటి గౌరవాన్ని దక్కించిన అభిరామ్ కు శుభాకాంక్షలు . ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ద్వారా అభిరామ్ తన కుటుంబానికి మాత్రమే కాకుండా సుల్తాన్‌పూర్ గ్రామానికి కూడా మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చాడని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత అభిరామ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.

## వివేక విద్యా భారతి ఉన్నత పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు






**ఆమనగల్లు, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
స్థానిక వివేక విద్యా భారతి పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. కార్యక్రమానికి రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ (డీ.జీ) ఆఫ్ ఎన్సీసీ సరోజ బాల ఠాగూర్, డాక్టర్ పుల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం సరోజ బాల ఠాగూర్ మాట్లాడుతూ.. ఎన్ సీ సీ (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) లో చేరడం వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని ఇది డిఫెన్స్ (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్), పారా మిలిటరీ మరియు పోలీస్ ఉద్యోగాలలో 'సీ ' సర్టిఫికేట్ దారులకు ప్రత్యేక రిజర్వేషన్లు, బోనస్ మార్కులు, రాత పరీక్ష మినహాయింపు వంటి గొప్ప ప్రయోజనాలను అందిస్తుందని తెలియజేశారు. అనంతరం ఎన్ సీసీ లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ మహమూద్, ఉపాధ్యాయులు మల్లేష్, కరుణాకర్, విజేశీదర్, నజీర్, భరత్, అబ్రా, స్వప్న, రత్నకుమారి, అరుణ, షమీం, కీర్తి, మీనా, స్వాతి, శంకర్, అంజు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మ్యూజిక్ డైరెక్టర్ సుధాకర్



**ఎలిగేడు, జనవరి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ లో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎలిగేడు గ్రామానికి చెందిన సినీ మ్యూజిక్ డైరెక్టర్ సుధాకర్ వెంగీ దంపతులు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ కరీంనగర్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆ స్వామివారి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ గత బ్రహ్మోత్సవాల్లో కూడా పాల్గొనడం జరిగిందని అన్నారు. అనంతరం బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు సిరిపురం మనోజ్ కుమార్ శేష వస్త్రంతో దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశెట్టి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్ రాజీవ్‌నగర్‌లో గణతంత్ర వేడుకలు



**బోడుప్పల్, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బోడుప్పల్ రాజీవ్‌నగర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ కమ్యూనిటీ హాల్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దానగల్లా యాదగిరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మున్సిపల్ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం. ప్రజలు కలసి మెలసి ఉండాలి. రాజీవ్‌నగర్ కాలనీ ఏర్పాటుకు చేసిన పోరాటం ఫలితమే నేటి అభివృద్ధి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోపు రాములు, కాలనీ ఉపాధ్యక్షుడు నానాజీ, కమ్యూనిటీ హాల్ అధ్యక్షుడు చిప్పల శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు అన్నందాసు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి తుక్కోజీ అమరేందర్, కోశాధికారి కిలారి అశోక్, సలహాదారులు రాజగోపాల్, సతీష్ కుమార్, బ్లాక్ ఇంచార్జ్‌లు ఇదుల వెంకటేష్, గోరిగే సతీష్ కుమార్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను విమర్శిస్తే తగిన గుణపాఠం అధ్యక్షులు రాజగోపాల్



**అచ్చంపేట జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో అచ్చంపేట తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి సాధించింది ఏమీలేదని, మరియు అచ్చంపేట నియోజకవర్గం అంధకారంలో నెట్టి పబ్బం గడిపిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పై మతిస్థిమితం కోల్పోయి మాట్లాడడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసము సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పథకాలు అమలు పరిచిన ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,అని తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు మరియు దళితుల కొరకు అభివృద్ధి పథకాలు తీసుకొచ్చిన ఘనత డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,అనిఈ సందర్భంగా తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు లేదని మరియు ఇంతానీచంగా దిగజారి మాట్లాడడం గువ్వల బాలరాజ్ కి చెల్లిందని తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్ వివరించారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, ను విమర్శిస్తే అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన సమయంలో ప్రజల తగిన విధంగా గుణపాఠం చెప్తారని తెలిపారు.

## ఘనంగా మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.



ఎలిగేడు గ్రామపంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ కప్పల ప్రవీణ్

**ఎలిగేడు, జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మండలంలోని 12 గ్రామాల్లో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా తహసీల్దార్ యాకయ్య, ఎంపీడీవో బాస్కర్రావు, ఏవో ఉమాపతి, ఎంఈవో నరేంద్రచారి,ఏపీఎం గీత వెటర్నరీ వైద్యురాలు ఝాన్సీ, మెడకల్ ఆఫీసర్ నిస్సీ క్రిస్టీనా విద్యుత్ ఏఈ సంపత్ కుమార్ తమ తమ కార్యాలయాల్లో, సర్పంచ్లు కప్పల ప్రవీణ్, వెంకట్రెడ్డి,వెంకటేశ్ గౌడ్, రమాదేవి-సంపత్, సిద్ది తిరుపతి, శైలజ-వెంకట్రామ్డి,బాపయ్య, కొమురయ్య, రంగు లత-శ్రీనివాస్ గౌడ్, రాధ గంగా జమున, రజిత, వాణి వారి.వారి జీపీ కార్యాలయాల్లో, ప్రభుత్వం.. ప్రయివేటు పాఠశాలల్లో హెచ్ఎంలు,సింగిల్విండో కార్యాలయాల్లో చైర్మెన్లు, అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు, జాతీయ జెండాలను ఎగురవేసారు.పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు .యువజన సంఘాల నాయకులు. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

## ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు





**ఆమనగల్లు, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రిపబ్లిక్ డేను పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలో విద్యార్థులునిర్వహించిన ప్రభాతభేరి అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై జాతీయ జెండాలను చేత భూని జాతీయ భక్తి గీతాలు అలపిస్తూ, మహనీయుల వేషధారణలో విద్యార్థులు పరేడ్ నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ కార్యాలయాలలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి కమిటీ లే పార్టీకి పునాదులు

- మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ



**ఆమనగల్లు, జనవరి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాల్సిందేనని, గ్రామ స్థాయి కమిటీలే పార్టీకి పునాదులని మాజీ వైస్ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిట్ట నారాయణ అన్నారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఆకుతోట పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నారాయణ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పార్టీకి నిబద్ధతగా, నిరంతరం పనిచేసే కార్యకర్తలనే గ్రామ కమిటీల్లో నియమించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత







**సిద్దిపేట/మానకొండూర్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తిమ్మాపూర్ ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రజలంతా కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు దేశానికి ప్రాణవాయువులని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కె. హైమావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్‌తో కలిసి స్వాతంత్ర్య సమరయోధులు వెంకటాచారి, పద్మలను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, శకటాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. 181 మంది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యుత్, ఆర్టీసీ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, అటవీ, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నూతన కమిటీ నియామకం



**కరీంనగర్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

తెలంగాణ ధార్మిక మరియు హిందూ మత సంస్థలు, ఎండోమెంట్స్ చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం దేవాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు కరీంనగర్ మార్కెట్ రోడ్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల కమిటీని ఏర్పాటు చేశారు. కరీంనగర్ పట్టణానికి చెందిన అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ 11 మంది సభ్యులతో కమిటీని నియమించారు. వీరిలో సిరిపురం మనోజ్ కుమార్, కోమండ్ల శిరీష, చందా లక్ష్మీనారాయణ, తోట రాజేందర్, వంగల విద్యాసాగర్, మిట్ట కుమార స్వామి, చెప్యాల రాజి రెడ్డి, ఉప్పల బాలాజీ, కూన దామోదర్, ఎనుగుర్తి రమేష్, గోనె స్వప్న శ్రీ ఉన్నారు. ఈ కమిటీ సభ్యులు 24 జనవరి 2026 నుండి 1 ఫిబ్రవరి 2026 వరకు పదవిలో ఉంటారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు దేవదాయ శాఖకు మరియు ప్రజలకు మధ్య వారధులుగా పనిచేయనున్నారు.

ఉత్సవ కమిటీ సభ్యులు తమ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ ఈఓ, ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వెల్దండగౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ జనవరి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



వెల్దండమండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యం లో పివిఆర్, ఫుడ్ హోటల్ లో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్దండ మండల గౌడ సంఘం అధ్యక్షులు, మట్ట వెంకటయ్య గౌడ్, సంఘం సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు అల్లాజీ గౌడ్, ఉపాధ్యక్షులు మట్ట మదన్ గౌడ్, గ్రామ అధ్యక్షులు మట్ట ఆంజనేయులు గౌడ్, కె. అంజయ్య గౌడ్, గౌని జంగయ్య గౌడ్, రౌతు మహేశ్వర్ గౌడ్, కొమ్మగోని రామచంద్రయ్య గౌడ్, సర్పంచ్ సత్తూరీ ప్రసాద్ గౌడ్, మట్ట నాగయ్య గౌడ్, మట్ట సాయిబాబుగౌడ్, మట్ట శేఖర్ గౌడ్, మట్ట శ్రీనివాస్ గౌడ్, తిరుపతయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, నరేష్ గౌడ్, మట్ట భారత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్చే జర్నలిస్టు ఫజుల్ రహమాన్కు ఘన నివాళులు



**హుస్నాబాద్,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సీనియర్ జర్నలిస్టు మహ్మద్ ఫజుల్ రహమాన్ మరణం పట్ల హుస్నాబాద్ ప్రజలు, మిత్రులు, రాజకీయ అధ్యక్షుడు నాయకులు కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి అసోసియేషన్, హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఫజుల్ రహమాన్ సేవలను స్మరించి నివాళులు అర్పించారు. ఆయనతో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు పలు అంశాలపై చర్చించానని, అనారోగ్య సమయంలో వైద్య సహాయం అందించేందుకు కృషి చేశానని గుర్తుచేశారు. జర్నలిస్టుగా కష్టతరమైన జీవితం గడిపి, హుస్నాబాద్ పబ్లిక్ స్కూల్ స్థాపించి విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. మంత్రి మాట్లాడుతూ, ఫజుల్ రహమాన్ పేరుతో ప్రతి సంవత్సరం ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందజేస్తామని ప్రకటించారు. దీనికి సంబంధించిన నిధులను ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. హుస్నాబాద్ ప్రముఖులు మాట్లాడుతూ, జర్నలిస్టుగా, రచయితగా, కళాకారుడిగా, విద్యావేత్తగా ఆయన ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని, హుస్నాబాద్ సలాం పేరిట చరిత్రను ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని, హుస్నాబాద్ గడ్డ ఫజుల్ భాయ్‌ను ఎన్నటికీ మరవదని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు పందిళ్ళ శంకర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిట్టల తిరుపతి, తోటి మిత్రులు, కుటుంబ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెనీ విజయవంతం చేయాలి - ఎడ్ల రమేష్

**కరీంనగర్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



కరీంనగర్ పట్టణ లారీ డ్రైవర్లు యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఏఐఆర్టీడబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షుడు పున్నం రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 17 మందితో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఎం.ఎం.కె. ఆరిఫ్ అధ్యక్షుడిగా, ఎలుకపల్లి రమేష్ ప్రధాన కార్యదర్శిగా, కుమార్ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు, మోటార్ వాహన సవరణ చట్టం, హిట్ అండ్ రన్ సెక్షన్ వంటి నిర్ణయాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం-2025, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100శాతం విదేశీ పెట్టుబడులు వంటి నిర్ణయాలను ఉపసంహరించాలని కోరారు. 2026 ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో లారీ డ్రైవర్లు, రవాణా రంగ కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లకు అనుకూలంగా మారుస్తోందని, ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ లారీ డ్రైవర్లు క్లీనర్ యూనియన్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్ మొయినుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎలుకపల్లి రమేష్, కోశాధికారి సముద్రాల రాజకుమార్, ఉపాధ్యక్షులు షఖిల్ అహ్మద్, దమ్మక్కల నారాయణ, యుండి జహీంగీర్, సహాయ కార్యదర్శులు ఎండి అమిన్, పురుషోత్తం, కమిటీ సభ్యులు ఖాన్, ఇంతియాజ్, చందు, కమ్రుద్దీన్, సుభాని, నిర్మల్ సింగ్, అమీర్, కొమురయ్య, మహమ్మద్ గోరె, విజయేందర్ రెడ్డి, ఎండి ఇర్ఫాన్, జయంత్, అనిల్, రాము, కనకయ్య, రియాజ్, శంకర్, రాజు, ఆంజనేయులు, కిషన్, శ్రీను, సదానందం, సాయిలు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను మంత్రముగ్ధుల్ని చేసిన సాయి భజన మండలి




**కరీంనగర్ ,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: వెంకటేశ్వర స్వామి నవమ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదర్శనగర్‌కు చెందిన శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి నిర్వహించిన భజన సత్సంగం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు జరిగిన 987వ భజన సత్సంగంలో సర్వ దేవత ప్రార్థనలు, సామూహిక హనుమాన్ చాలీసా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలపించగా, పాల్గొన్న భక్తులు పరవశులయ్యారు. మండలి అధ్యక్షుడు నలమాచు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆలయ చైర్మన్ చకిలం శ్రీనివాస్, సాంస్కృతిక ఇన్‌చార్జ్ గోగుల ప్రసాద్, రవీందర్ సహకరించారని సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భజనలో నలమాచు చంద్రశేఖర్-రాణి, దగ్గుల మధుసూదన్-మౌనిక, చిట్టిమల్ల కొండయ్య-స్వర్ణలత, శ్రీరాముల రాము, విశ్వనాథుల శ్రీనివాస్, దయాసాగర్, రామిడి శ్రీధర్, ముప్ప సత్యం, మల్యాల అనంత నరసయ్య, సురేష్, సతీష్, కేశెట్టి లక్ష్మణ్ జయ, వనజ, భారతి, సావిత్రి, ఎలగందుల శోభ, జిల్లా కృష్ణమూర్తి, మద్దెల అంజయ్య, రాచమల్ల రంజిత్, ఎల్లంకి ప్రదీప్, లక్కాకుల శ్రీదేవి, పున్నమ చందర్, చిట్టిమల్ల శ్రీనివాస్-చంద్రకళ, ఆర్.ఎస్.పి. రెడ్డి-శశికళ, పాత విశ్వనాథం-చంద్రకళ, కొండూరు అమర్నాథ్-శోభారాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భజన మండలి సభ్యులను గోగుల ప్రసాద్, రవీందర్ శేష వస్త్రం, మేమెంటోలు, సర్టిఫికెట్లతో సన్మానించారు.

# ఆర్టీసీ బస్సు డిపోలో సీసీ పనులకు శంకుస్థాపన



**హుస్నాబాద్ ,జనవరి 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హుస్నాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో వర్షం కురిసినప్పుడు ఏర్పడే ఇబ్బందులను నివారించేందుకు సీసీ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. డిపో మేనేజర్, సిబ్బంది సూచనల మేరకు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఈ పనులు ప్రారంభించారని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా హుస్నాబాద్ బస్ స్టేషన్ అభివృద్ధి చేస్తున్నామని, కొత్త బస్సులు ఏర్పాటు చేసి పాత బస్సులను మార్చుతున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, కాలనీలకు కొత్త రూట్లలో బస్సులు నడపడానికి ఆర్టీసీ చర్యలు చేపట్టిందని వివరించారు. మహా లక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ నష్టాల నుండి బయటపడుతూ లాభాల్లోకి వస్తోందని, కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు కొత్త బస్సులు కొనుగోలు, ఉద్యోగ నియామకాలు, ప్రయాణికుల సౌకర్యాల పెంపు, రెండు కొత్త డిపోలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 341 బస్ స్టేషన్లు, 97 డిపోలు, 10 వేల బస్సులు రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులను 35 లక్షల కిలోమీటర్ల మేర రవాణా చేస్తున్నాయని, వీటిని మరింత విస్తరించాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు.

# చేనేత కార్మికుల పాత్రపై దాసరి ఉష వ్యాఖ్యలు





**పెద్దపల్లి ,జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నారాయణదాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చి ప్రజాస్వామ్యానికి పునాది వేసిందని, కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకునే జాతీయ పండుగగా గణతంత్ర దినోత్సవం నిలిచిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కృషిని స్మరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు చింతకింది చంద్రమౌళి, కోశాధికారి వీరమల్ల విద్యాసాగర్ రావు, ఉపాధ్యక్షులు కొండా లింగమూర్తి యాదవ్, ఈదునూరి జైపాల్, సంయుక్త కార్యదర్శి కొమిరిశెట్టి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మహనీయులకు నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, ప్రగతిలోనూ చేనేత కార్మికుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. బ్రిటిష్ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ చేనేత వస్త్రాలను ధరించి పోరాడిన పద్మశాలీల త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని గుర్తుచేశారు.తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 16న బాపూజీ విగ్రహం జిల్లాకు రానున్నట్లు వెల్లడించి, ప్రతిష్టాపన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి స్థలాన్ని ఎంపిక చేస్తామని తెలిపారు. పద్మశాలీలు ఐక్యమత్యంతో రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, వైస్ ప్రెసిడెంట్ కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవేన స్వప్న, మండల కన్వీనర్లు, పద్మశాలి సంఘం నేతలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**యాచారం జనవరి26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** : యాచారం మండలం నక్కర్త - మేడిపల్లి గణతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉదయమే మేడిపల్లి గ్రామంలో ప్రధాన వీధిలో గుంట తిరుగుతూ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ గీతాలను పాడుతూ, నినాదాలు చేస్తూ బ్యాండ్ వాయిద్యాలతో ర్యాలీలు నిర్వహించారు. నక్కర్త మేడిపల్లి గ్రామ పంచాయితి వద్ద సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ జాతీయ జెండా ఆవిష్కరించారు, నక్కర్త - మేడిపల్లి లో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో జూ×వీ మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ్మా జాతీయ జెండా ఆవిష్కరించారు.గ్రాను ప్రభుత్వ పాఠశాల వద్ద ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, మేడిపల్లి అంగన్ వాడి వద్ద రాజ్యలక్ష్మి ఉపాధ్యాయు రాలు జాతీయ జెండా ఆవిష్కరించారు. మరియు యువజన సంఘం నాయకులు ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అమెజాన్‌లో 16,000 మందిపై వేటు!

### రిస్క్‌లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నైల్లోని ఉద్యోగులు




**వాషింగ్టన్, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
: టెక్ దిగ్గజం 'అమెజాన్' మరో దఫా పెద్ద ఎత్తున ఉద్యోగాల తొలగింపును చేపడుతున్నది. మంగళవారం దాదాపు 16,000 మందిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు రంగం సిద్ధం చేసింది. అమెజాన్ వెబ్ సర్వీసులు, ప్రైమ్ వీడియో సహా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న భారతీయ ఉద్యోగులపై, ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్, చెన్నైల్లో పనిచేస్తున్న వారిపై తీవ్ర ప్రభావం పడుతున్నట్టు వార్తలు వెలువడ్డాయి. జూన్ 2026 నాటికి సంస్థలోని 30 వేల మంది ఉద్యోగులపై వేటు వేసేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నది.బ్లైండ్, రెడిట్ సహా పలు సోషల్‌మీడియా వేదికలపై అమెజాన్ ఉద్యోగులు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. భారత్‌లోని వివిధ నగరాల్లో పనిచేస్తున్న అమెజాన్ ఉద్యోగులంతా రిస్క్‌లో ఉన్నట్టు తెలుస్తున్నది. అమెజాన్ 2025లో రీస్ట్రక్చరింగ్ డ్రైవ్ పేరుతో ఉద్యోగాల తొలగింపును చేపట్టింది. తొలి దశలో భాగంగా గత ఏడాది అక్టోబర్‌లో 14 వేల మందిని విధుల నుంచి తొలగించింది.

# ప్రతి 20 నిమిషాలకు ఓ భారతీయుడి అరెస్ట్

### అమెరికా బోర్డర్ డాటా వెల్లడి



**వాషింగ్ట-జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తూ అక్కడి సరిహద్దుల్లో ప్రతి 20 నిమిషాలకు ఓ భారతీయుడు అరెస్ట్ అవుతున్నట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం వెల్లడించింది. రోజుకు 65 మంది భారతీయులు అరెస్ట్ అవుతున్నట్టు తెలిపింది. అయితే 2024తో పోలిస్తే 2025లో ఈ సంఖ్య కాస్త తగ్గినట్టు పేర్కొన్నది. 2024లో 85,119 మందిని అరెస్ట్ చేయగా, 2025లో 23,830 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపింది.అక్రమ వలసలకు భారత్ ప్రధాన దేశంగా నిలుస్తున్నదని ఈ నివేదిక ఆరోపించింది. అడ్డుకున్న భారతీయుల్లో అత్యధికులు ఉద్యోగం, మెరుగైన వేతనాల కోసం వచ్చిన వాళ్లే ఉన్నారని, కఠినమైన విధానాలు అక్రమ చొరబాట్లను గణనీయంగా తగ్గించగలిగినట్టు పేర్కొన్నది. దీంతో చొరబాటుదారులు అత్యంత ప్రమాదకరమైన మార్గాల్ని ఎంచుకుంటున్నారని నివేదిక తెలిపింది.

# డ్రాగన్, ఏనుగు కలిస నృత్యం చేయాలి

### రిపబ్లిక్ డే సందేశంలో జిన్‌పింగ్



**న్యూఢిల్లీ జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చైనా అధ్యక్షుడు జీ జీన్‌పింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అభినందన సందేశం పంపారు. ఈ సందేశంలో 'చైనా భారత్ మంచి స్నేహం కలిగిన పొరుగు దేశాలుగా ఉండడం సరైన ఎంపిక అయి ఉండాలి. విజయం సాధించడానికి ఒకరికొకరు సహాయపడే భాగస్వాములుగా ఉండాలి. డ్రాగన్, ఏనుగు కలిసి నృత్యం చేయాలి' అని జిన్‌పింగ్ భారత్‌లోని చైనా జు ఫీహాంగ్‌కి షేర్ చేసిన పోస్టులో పేర్కొన్నారు.

# బద్రినాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లో హిందుయేతరులపై నిషేధం!

### ఆలయ కమిటీ ప్రతిపాదన



**న్యూఢిల్లీ, జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉత్తర భారతంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన బద్రినాథ్, కేదార్‌నాథ్ ఆలయాల్లోకి ఇకపై హిందువులను మాత్రమే అనుమతించాలని బద్రినాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ నిర్ణయించింది.గంగోత్రి, ముక్బా, బద్రినాథ్, కేదార్‌నాథ్ సహా బీకేటీఎస్ ఆధ్వర్యంలోని అన్ని ఆలయాల్లో హిందూయేతరుల ప్రవేశంపై నిషే ధం విధించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ మేరకు చేపట్టిన తీర్మానాన్ని ఆదివారం బీకేటీఎస్ ఆలయ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. త్వరలో జరగబోయే బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభించనున్నది.

# స్ఫూర్తిదాయకంగా కీరవాణి 'వందే మాతరం'



**న్యూఢిల్లీ జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
: ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సరికొత్తగా రూపొందించిన 'వందే మాతరం' గేయం గణతంత్ర దినోత్సవాల్లో మారుమోగింది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో సోమవారం జరిగిన కవాతులో ఆయన నేతృత్వంలో దాదాపు 2,500 మంది కళాకారులు ఈ గేయాన్ని ఆలపించారు. ఈ 'వందే మాతరం' గేయం ఆహూతుల్లో భావోద్వేగాన్ని నింపింది. విభిన్న సంస్కృతుల మేళవింపుగా ఈ ప్రదర్శన జరిగింది. గణతంత్ర దినోత్సవ కవాతుకు సంగీతం సమకూర్చడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని కీరవాణి ఎక్స్ వేదికగా చెప్పారు.

### అధ్యక్షుడి భారత పర్యటన తర్వాత.. పాక్ ఎయిర్‌పోర్ట్ ఒప్పందం రద్దు చేసిన యూఏఈ



**అబుదాబి జనవరి 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాకిస్థాన్‌కు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) షాక్ ఇచ్చింది. ఆ దేశ అధ్యక్షుడి భారత పర్యటన తర్వాత కీలక నిర్ణయం తీసుకున్నది. ఇస్లామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్వహించే ప్రతిపాదనను యూఏఈ విరమించుకున్నది. 2025 ఆగస్ట్ నుంచి చర్చలు జరుగుతున్న ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నది. యూఏఈ తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని పాకిస్థాన్ దినపత్రిక 'ది ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' ధృవీకరించింది. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాల అవుట్‌సోర్స్ భాగస్వామిని గుర్తించకపోవడంతో నిర్వహణ ప్రణాళికను యూఏఈ రద్దు చేసినట్లు పేర్కొంది.కాగా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్ జనవరి 19న భారత్‌లో ఆకస్మికంగా పర్యటించారు. ప్రధాని మోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకు రెండు గంటల పర్యటనకు కుటుంబ సమేతంగా విచ్చేశారు. భారత్‌తో పలు కీలక ఒప్పందాలు చేసుకున్నారు. మరోవైపు యూఏఈ అధ్యక్షుడిగా అల్ నహ్యాన్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత భారత్‌లో పర్యటించడం ఇది మూడోసారి. గత పదేళ్లలో ఐదో పర్యటన కావడం విశేషం. యూఏఈ అధ్యక్షుడి ఆకస్మిక భారత పర్యటన తర్వాత కీలకమైన పాకిస్థాన్ విమానాశ్రయ ఒప్పందాన్ని ఆ దేశం రద్దు చేయడం విశేషం.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక

మంగళవారం 27 జనవరి 2026



# మంచు మనోజ్ నుంచి మరో పవర్ ఫుల్ ట్రాన్స్‌ఫర్మేషన్..
# 'డేవిడ్ రెడ్డి' ఫస్ట్ లుక్‌తో హై వోల్టేజ్ హైప్


'బైరవం', 'మిరాయ్' లాంటి సక్సెస్‌లతో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన మంచు మనోజ్.. ఇప్పుడు కెరీర్‌లోనే అత్యంత ఇంటెన్స్ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్ ఖరారైంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ లుక్ పూర్తిగా షాక్ ఇచ్చేలా ఉంది. చేతిలో ఆయుధం, కళ్లలో ప్రతీకారం, ముఖంలో క్రూరత్వండ ఓ భారీ యాక్షన్ సీన్ బ్యాక్‌డ్రాప్‌లో కనిపించిన మనోజ్ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఈ లుక్‌ను షేర్ చేస్తూ మనోజ్ "ఇది నాలో ఇప్పటివరకూ బయటకు రాని ఒక వైపు. ఎలాంటి కరుణ లేని పాత్ర" అంటూ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చారు. 'డేవిడ్ రెడ్డి' కథ బ్రిటీష్ పాలన కాలంలో జరుగుతుంది. 1897 నుంచి 1922 మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. హీరో పాత్ర ఫిక్షనల్ అయినప్పటికీ, సామాజిక అణచివేతలు, కుల వివక్ష, బ్రిటీష్ అణచివేతకు ఎదురొడ్డి నిలబడిన ఓ రెబల్ యోధుడి ప్రయాణమే ఈ సినిమా మూలకథ. స్వాతంత్ర్యం అడిగి కాదు.. పోరాడి తెచ్చుకోవాలి అనే సిద్ధాంతంతో ముందుకెళ్లే పాత్రగా మనోజ్ కనిపించనున్నారు. ఈ సినిమాలో మనోజ్ వాడే భారీ బైక్ 'వార్ డాగ్' ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. దాదాపు 700 కేజీల బరువు ఉన్న ఈ బైక్‌తో పాటు, ఆయన చేతిలో ఉండే స్టిక్‌ను 'డెత్ నోట్'గా వర్ణిస్తున్నారు. ఇవే డేవిడ్ రెడ్డి ప్రధాన ఆయుధాలు అని దర్శకుడు వెల్లడించారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరోయిన్‌గా మరియా నటిస్తున్నారు. తెలుగు తో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాను రిలీజ్ చేయనున్నారు. చరిత్ర పుస్తకాల్లో కనిపించని కొన్ని దారుణ సంఘటనలు, వాటిని ఎదుర్కొనేందుకు ఒక వ్యక్తి ఎంత తీవ్రంగా పోరాడితే ఎలా ఉంటుందనే అంశాన్ని 'డేవిడ్ రెడ్డి' చూపించనుందని మనోజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఫస్ట్ లుక్‌తోనే ఆ మాటలకు బలం చేకూరింది. మొత్తానికిడ మంచు మనోజ్ కెరీర్‌లోనే మోస్ట్ వైలెంట్, మోస్ట్ ఇంటెన్స్ పాత్రగా 'డేవిడ్ రెడ్డి' నిలవబోతోందన్నది ఫస్ట్ లుక్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది.



## హాట్ ఫోజుల్లో నేహా శెట్టి..

# రవితేజకు కొత్త ఆశలు రేపుతున్న 'ఇరుముడి'

### డివోషన్ టచ్‌తో మాస్ మహారాజ్ రీబూట్?




మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఇక అయ్యప్ప మాలధారణ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, 2026 ఎండింగ్‌లో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా? అనే ఆసక్తి ఇండస్ట్రీలోనూ, అభిమానుల్లోనూ పెరుగుతోంది.



# ఐటం పాటల ట్రెండ్‌కు బ్రేక్..

### రష్మిక మందన్నా పెట్టిన షరతులు ఇప్పుడు హాట్ టాపిక్

ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు "హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు" అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరు దర్శకులు ఎవరో మాత్రం ఇప్పుడే వెల్లడించలేనని, సరైన సమయంలో తానే చెబుతానని చెప్పిందట. దీంతో రష్మిక ఐటం పాటల విషయంలో స్పష్టమైన హద్దులు పెట్టుకున్నారనే చర్చ మొదలైంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో ఆమెకు ఉన్న క్రేజ్‌ను ఎన్‌క్యాష్ చేసుకోవాలని చాలామంది ప్లాన్స్ వేస్తుండగా, ఈ కండీషన్ వాళ్లకు షాక్ ఇచ్చిందని టాక్. అయితే రష్మిక మాత్రం ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉంది. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమా 'మైసా'లో కీలక పాత్రలో నటిస్తుండగా, విజయ్ దేవరకొండ 14వ సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. మరోవైపు బాలీవుడ్‌లో 'కాక్‌టెయిల్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. నటిగా, డాన్సర్‌గా తనను తాను విభిన్నంగా ప్రెజెంట్ చేసుకుంటూనే, అవసరమైతేనే ఐటం పాటలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నదే రష్మిక స్ట్రాటజీగా కనిపిస్తోంది.

## క్రేజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది?



ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారు పెద్దలు. కానీ రచ్చ గెలిచి, తర్వాత ఇంటిని కూడా గెలిచి భళా అని పించుకున్న తెలుగు సోయగం శ్రీలీల. తొలుత కన్నడంలో గెలిచి, తర్వాత తెలుగులో నిలిచి.. ఇప్పుడు హిందీ, తమిళం అన్నింటినీ కవర్ చేస్తూ.. జాతీయ స్థాయిలో గుర్తింపుకై ప్రయత్నాలు చేస్తున్నది ఈ అందాలభామ. తాజాగా ఈ తెలుగమ్మాయి డైరీలో ఓ ప్రతిష్టాత్మక చిత్రం వచ్చి చేరిందని వినికిడి. కోలీవుడ్ సన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో ఓ సైన్స్‌ఫిక్షన్ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలోని ఇద్దరు కథానాయికల్లో ఒకరిగా శ్రీలీల ఎంపికైందని కోలీవుడ్ న్యూస్. ఇటీవలే శ్రీలీలకు ప్రదీప్ కథ వినిపించాడని, పాత్ర నచ్చడంతో శ్రీలీల పచ్చజెండా ఊపేసిందని తెలిసింది. రీసెంట్‌గా 'పరాశక్తి'తో తమిళ ప్రేక్షకుల్ని పలకరించిన శ్రీలీలకు అక్కడ నిరాశే ఎదురైంది. ఈ సారి పరాజయం ఎరుగని ప్రదీప్ రంగనాథన్‌తో రాబోతున్నది శ్రీలీల. ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.